డుంటాడు?" అడిగాడు రఘురామ్.

అతను నవ్వుతూ నవ్వి, "ఆయన మీ[...] దొరక డండీ. ఎన్ని వ్యవహారాలు? ఈ చుట్ట[...] పక్కల గ్రామాల్లో ఎక్కడ ఆపద వుంటే అక్క[...] ఆయ మంటాడు. ఈ పక్కనే ఒక పల్లెటూ[...] పాకలకి నిప్పంటుకుందని తెలిసి అతనికి చెప్పా[...], పరిగె త్తాడు" అన్నాడతను.

రఘురామ్‌కి సోమయ్య గురించి తె[...]సుకోవా లని కుతూహలం కలిగింది. "ఓహో[...] సమాజ సేవన్నమాట. మీరు అతని బంధువు[...]? మరి అతను చూస్తే సాధారణంగా వున్నాడు ఇ[...]ప్రలెలా? టౌన్లకు, సిటీలకు వెళ్ళి చందాలు కలెక్ట్[...]స్తాడా?" అడిగాడు.

'నే పనిచేస్తున్న స్కూల్లోనే అతని పి[...]లు చదువుతున్నారు. అంచేత నాకన్ని విషయాల[...] తెలుసు. అతనికి కొద్దిగా పొలం, తోట వున్నాయి. కూరగాయలు పండిస్తాడు, డైరీకి పాలు అమ్ముతాడు. మీరనుకున్నట్టు చందాలకి కాదండి టౌన్‌కి వెళ్ళేది. ఎన్నడూ మరొకరి ముందు చెయ్యి చాచి ఎరుగడు. జీవనోపాధికి ప్రకృతిమీద ఆధారపడుతూ, వున్నంతలో ఇతరులకు చేతనైనంత చేయూతనిస్తున్న సోమయ్యని చూసి లక్షలు సంపాదిస్తూ జల్సాలకు దుర్వినియోగం చేస్తున్నవాళ్ళు కాలాన్నీ, డబ్బునీ ఎలా సద్వినియోగం చేయవచ్చో నేర్చుకోవాలి. రాజమండ్రిలో వున్న వృద్ధాశ్రమానికి అప్పుడప్పుడు బస్తాడు బియ్యం, కూరలు, చిరుతిళ్ళు తీసుకెళ్ళి ఇస్తుంటాడు" అన్నాడతను.


"రాజమండ్రిలో వృద్ధాశ్రమమా? అంటే..?"

అతను చెప్పిన పేరు విని ఛెళ్ళున చెంపమీద కొట్టినట్టయింది రఘురామ్‌కి. అది..అది.. తన అత్తగారుంటున్న ఆశ్రమమే. ఆమెకు తన భార్య ఒక్కతే సంతానం. భర్తపోయినప్పటి నుంచీ ఒంటరిగా వుంటోందని తెల్సి కూడా తను ఏం పట్టించుకోలేదు. పొద్దున్న తను వెళ్ళినప్పుడు 'పిల్లలకి తీసుకెళ్ళండి' అంటూ మామిడి తాండ్ర యిచ్చింది. 'ఎప్పుడైనా ఎవరికైనా నేను యిచ్చింది ఏముంది? ఎప్పుడూ నేను తీసుకోవడమేగానీ యిచ్చింది ఏముంది?' అనుకున్నాడు సిగ్గుగా.

"సారూ! ఇదేనేటండి మీ టిక్కెట్టు నా చెప్పు కింద వుందండి" , 'మే ఐ హెల్ప్ యూ' అనే అర్థం స్ఫురించేలా చూస్తూ సోమయ్య అన్నమాట గుర్తొచ్చి ఛెళ్ళున మనసుకి తగిలింది.

**-గోళ్ళమూడి పద్మజ (హైదరాబాద్)**

## ఇద్దరూ ఇద్దరే!



**శివరాం గొంతు ఎండిపో[...]తోంది. అది ఎండాకాలం కాబట్టి దప్పికతో గొంతు ఎండిపోతున్నదని మీరు[...] అను కుంటే మాత్రం పప్పులో కాలేసి[...]ట్లే! ఏ కాలమైనా అతని దాహం [...]మాత్రం అంతులేనిది. సాయంత్రం అ[...]య్యేటప్పటికి క్వార్టరు బాటిల్ విస్కీ గొ[...]తులో పోసుకోనిదే అతని మనసు [...]ంతిం చదు. రాత్రికి నిద్ర పట్టదు.**

సాయంత్రం ఆరు దాటింది. నాలు[...] పిడచకట్టుకొని పోతున్నది. జేబులో చూస్తే [...]యాపైసా లేదు. నెలాఖరు రోజులు. ఏం చెయ్యా[...] తోచక కాలుగాలిన పిల్లిలా రోడ్డుమీద తిరుగు[...]న్నాడు శివరాం. కళ్ళూ, కాళ్ళూ బార్ వైపు లా[...]గుతుంటే ఖాళీ జేబు మాత్రం వెక్కిరిస్తూ నవ్వు[...]తున్నది. ఇంతలో రోడ్డుమీద నడిచి వస్తున్న [...]రంగారావు పడ్డాడు శివరాం దృష్టిలో. 'దొరికాడు[...] వెధవ! రోజుకి పది గంటలు పేకాటలోనే గ[...]డుపుతూ వుంటాడు. వీడి జేబులో ఎప్పుడూ ఎం[...] కొంత డబ్బు వుంటుంది. కాని అడిగితే ఇవ్వడే[...] అంతా ఊడగొట్టి పంపించారని ఏడుస్తూ [...]తాడు. కాబట్టి అడిగి లాభం లేదు. ఏదో ఒక ఉ[...]యంతో లాగించాలి' అనుకుంటూ రంగారావుకు[...] దురువెళ్ళాడు శివరాం.

ఎదురువస్తున్న శివరాంని చూడగానే[...] పోయిన ప్రాణం లేచివచ్చినట్లనిపించింది రంగా[...]రావుకు. పేకాటలో సర్వమంగళం పాడించుకొని[...] వస్తున్నాడు రంగారావు. మళ్ళీ కూర్చొని [...]డాలంటే చేతిలో డబ్బుల్లేవు. పోయిన డబ్బుం[...] తిరిగి సంపాదించుకొని వచ్చెయ్యాలి. ఇందుగ్గాను ఎవరు తగులుతారా, ఓ యాభై అప్పు అడుగుదాం అను కుంటూ వస్తున్నాడు రంగారావు హుషారుగా.

'ఈ శివరాంగాడి దగ్గర పగలంతా ఏమోకాని, సాయంత్రం అయేటప్పటికి మాత్రం విస్కీ నీళ్ళ కోసం డబ్బులు ఖచ్చితంగా ఉంటాయి. కానీ అడిగితే చచ్చి గిచ్చినా ఇచ్చే రకం గాదు. ఎలాగైనా ఓ యాభై లాగించేసి, పోయిన డబ్బు సంపాదించి వీడికో క్వార్టర్ బాటిల్ కొట్టించేస్తే సరిపోతుంది' అని మనసులో అనుకున్నాడు రంగారావు.

"హల్లో రంగారావ్! కులాసావా? చాలా రోజులకు కనిపిస్తున్నావు?" అంటూ శివరాం చేతులు చాచి రంగారావును వాటేసుకున్నాడు.

మరుక్షణంలోనే తన మనసులో ఆలోచించుకున్న ఉపాయాన్ని ఆచరణలో పెట్టాడు. శివరాం చేతులు రంగారావు జేబుల్లోకి వెళ్ళి ఖాళీగా తిరిగి వచ్చాయి. ఐడియా ఫెయిల్ అయినందుకు ముఖం చిట్లించుకున్నాడు. కానీ శివరాంకి తెలీదు, తనకొచ్చిన ఆలోచనే తన మిత్రుడికీ వచ్చిందని. అతని చేతులూ తన జేబుల్లోకి వెళ్ళి వచ్చాయని!

ఇద్దరూ ముఖాలు చిట్లించుకుని 'వెధవ పీనుగ! జేబులో పైసా లేకుండా రోడ్డుమీద ఎందుకు తిరుగుతున్నట్లో' అని మనసులో అను కుంటూ చెరోదారి పట్టారు.

**-బద్దిగం పాండురంగారెడ్డి (జగిత్యాల)**